ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమ గోదావరి
జిల్లా వార్తలు
5
శుక్రవారం 16 ఆగస్టు 2024





78వ స్వాతంత్ర్య వేడుకలు పురస్కరించుకుని జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన పలువురు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించారు. జిల్లా కేంద్రం భీమవరంలో మంత్రి నిమ్మల, కలెక్టర్ నాగరాణి, ఎస్పీ నయీమ్ అస్మి చేతుల మీదగా ప్రశంసా పత్రాలు అందించారు. అలాగే 12 స్వచ్ఛంద సంస్థలు, 9 మంది స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు చెందిన వారసులను మంత్రి సన్మానించారు.

- భీమవరం టౌన్

అధికారులకు ప్రశంసా పత్రాలు


ఉత్తమ అధికారి అవార్డు అందుకుంటున్న సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ శివరామ ప్రసాద్


మహిళా సంక్షేమం సుజాతారాణి


కార్మిక అధికారి లక్ష్మి


బీసీ వెల్ఫేర్ గణపతిరావు, సివిల్ సప్లయ్స్ సరోజని, డీఎల్‌డీవో అప్పారావు, డీపీఆర్వో నాగేశ్వరరావు


డీపీఆర్వో కార్యాలయం నెహ్రూ, సోమరాజు, డీఆర్‌డీఏ వేణుగోపాల్, డీఆర్వో ఉదయ భాస్కర్


ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ పిచ్చయ్య, ప్రణాళికాధికారి మోహన్‌రావు, జిల్లా సర్వే అధికారి జాషువా ప్రశంసా పత్రాలు అందుకున్నారు


జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రసాద్, ఆర్డీవో అంబరీష్, ఆర్డీవో ఉమా మహేశ్వరరావులకు ప్రశంసా పత్రాలు అందజేత


ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి నాగేశ్వరరావు, తణుకు కమిషనర్ వెంకట రమణ, ట్రాన్స్‌కో ఈఈ అహ్మద్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి




గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు, కలెక్టర్ నాగరాణి

అందరికీ విద్య, వైద్యం

పేదరికం నుంచి విముక్తే నిజమైన స్వాతంత్ర్యం.. పర్యాటక రంగ అభివృద్ధికి కృషి

స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి నిమ్మల ప్రసంగం

భీమవరం టౌన్, ఆగస్టు 15: సమాజంలో అందరూ సమానంగా ఎదగాలి, విద్య, వైద్యం సంపూర్ణంగా అందాలి. పేదరికం నుంచి విముక్తి పొందాలి. అప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. పర్యావరణ హిత పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.

నవ్యాంధ్రప్రదేశ్ వ్యవసాయక రాష్ట్రమని, అందుకే వ్యవసాయాన్ని రక్షించుకొని, రైతులను కాపాడుకోవాలనే ఆలోచనతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎన్‌డిఏ ప్రభుత్వం పనిచేస్తుదన్నారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులందరికీ 80శాతం సబ్సిడీపై 3166 క్వింటాళ్ల వరి విత్తనం పంపిణీ చేశామని అన్నారు. ఈ ఖరీఫ్ పంట కాలానికి అవస రమైన అన్ని రకాల ఎరువులు కలిపి 58,156 మెట్రిక్ టన్నులు కాగా ఇప్పటికే 50,156 మెట్రిక్ టన్నులు సిద్ధంగా ఉన్నాయన్నారు. కొబ్బరికి మద్దతు ధర కల్పించ డానికి భవిష్యత్తులో కొబ్బరిని కేవలం పూజా కార్యక్రమాలు, కొబ్బరినూనెకి పరి మితం కాకుండా ఇండోనేషియా, మలేషియా దేశాల మాదిరిగా కోకోనట్ ఆయిల్, కోకోనట్ పౌడర్, కోకోనట్ మిల్క్ వంటి ఉత్పత్తులను తయారు చేయవలసిన అవసరాన్ని గుర్తించామన్నారు. ఆక్వా హబ్‌గా రాష్ట్రం గుర్తించబడిందని, దానికి తగ్గట్టుగా ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.

విద్యార్థులందరికీ తల్లికి వందనం

జిల్లాలో 98,746 మంది విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పథకం కింద విద్యా కానుక కిట్లను ఉచితంగా అందించామన్నారు. ఈ సంవత్సరం నుంచి జూనియర్ కాలేజీ విద్యార్థులకు సైతం నోట్ బుక్స్, టెస్ట్‌బుక్స్ వంటి స్టడీ మెటీరియల్ ఉచితంగా అందించామన్నారు. డొక్కా సీతమ్మ పేరున మధ్యాహ్న బడి భోజనం పథకం ద్వారా జిల్లాలో 96,125 మంది విద్యార్థులకు భోజనం పంపిణీ జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా ఒక్క పిల్లవాడికి మాత్రమే కాకుండా రూ.14వేలు, రూ.13 వేలు కోతలు లేకుండా, ఒక సంవత్సరం కూడా ఎగ్గొట్టకుండా అతి త్వరలోనే విధివిధానాలను రూపొందించుకొని ప్రతి విద్యార్థికి తల్లికి వందనం రూ.14 వేలు అందజేస్తామన్నారు.

రైతుల బకాయిలు తీర్చిన ప్రభుత్వం

2023-24రబీ సీజన్‌లో 71,446 మంది రైతుల వద్ద నుంచి 6.41లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మన జిల్లాలో రూ.939 కోట్లు గత ప్రభుత్వం బకాయిలు పెడితే జూలై 3వ తేదీన రూ.515 కోట్లు, ఈనె ల 12వ తేదీన రూ.424 కోట్లు జిల్లా రైతులకు ఈ ప్రభుత్వం బకాయిలు తీర్చిందన్నారు.

జలవనరులకు పూర్వ వైభవం

జలవనరులలో జిల్లాకు పూర్వ వ్యవసాయ వైభవం తీసుకువస్తామన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన 79తూడు తొలగింపు పనులకు నేడు రూ. 10.67కోట్లు నిధులు మంజూరు చేసి, పనులు చేపట్టడమే కాకుండా అత్యవసర పనుల నిమిత్తం కోసం జిల్లాలో 103 పనులకు గాను రూ.34.57కోట్ల ప్రతిపాదనలు మంజూరు దశలో ఉన్నాయన్నారు.

పట్టణాల్లో అభివృద్ధికి నిధులు

జిల్లాలోని 5మునిసిపాలిటీలు, ఆకివీడు మునిసిపాలిటీల్లో తాగునీటి పథకాలకు రూ.409.70 కోట్లతో పనులు చేపట్టటం జరిగిందన్నారు. పేదవాడి ఆకలిని తీర్చే లక్ష్యంగా భీమవరంలో-3, తాడేపల్లిగూడెంలో మూడు, తణుకులో 1, పాలకొల్లులో 1 మొత్తం 8 అన్నక్యాంటీన్‌లను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జలజీవన్‌మిషన్ నిధులతో ఇంటింటికి కుళాయి ఏర్పాటుకు 1473 పనులకు రూ.403.21 కోట్లు మంజూరు చేశామన్నారు.

ఉద్యోగాల కల్పనకు ప్రణాళిక

డీఎస్సీ ఉద్యోగాలకు మొదటి సంతకం చేసి 16వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. స్కిల్ సెన్సెస్ సర్వే చేసి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళిక చేస్తున్నామన్నారు. త్వరలోనే నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు అందిస్తామన్నారు. 100శాతం గ్యాస్ కనెక్షన్లు ఉన్న జిల్లాగా, 100 శాతం విద్యుత్ కనెక్షన్లు ఉన్న జిల్లాగా, 100 శాతం బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా గుర్తించబడినట్లే, 100శాతం సౌర విద్యుత్‌పై ఆధారపడిన గ్రామం ఉన్న జిల్లాగా, 72 శాతం పోలవరం పనులు పూర్తవడం గాని, తాడేపల్లిగూడెంలో నిట్‌గాని, జిల్లాలో 2522 సిమెంట్ రోడ్లు వేయిడం గానీ, పంట కాలువలపై సోలార్ విద్యుత్ ప్యానల్స్ ఏర్పాటుగానీ ఇవన్నీ గత తెలుగు దేశం ప్రభుత్వ హయాంలోనే జరిగాయన్నారు. మళ్లీ నేడు తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమి ప్రభుత్వంలో మళ్లీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో ప్రథమస్థానంలో నిలుపుతామని అన్నారు.


జాతీయ జెండాకు వందనం చేస్తున్న మంత్రి నిమ్మల, కలెక్టర్ నాగరాణి, ఎస్పీ నయీం అస్మి

65 మంది పోలీసులకు ప్రశంసా పత్రాలు

భీమవరం క్రైం, ఆగస్టు 15 : జిల్లాలో 65 మంది పోలీసులకు గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాలు అందించారు. ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా కలెక్టర్ సీహెచ్ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, భారీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా అందించారు.

సమరయోధుల కుటుంబాలకు సన్మానం


స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాల వారసులను సన్మానించిన మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే


వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన శకటం

కలెక్టరేటు ప్రాంగణం పరేడ్ గ్రౌండులో పలు ప్రభుత్వ శాఖలు ఏర్పాటు

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

చేసిన శకటాల ప్రదర్శన వీక్షకులను ఆకట్టుకున్నాయి. వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయం, అగ్నిమాపక, విద్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, గృహ నిర్మాణ, రవాణా శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు ప్రదర్శన, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జంతు ప్రదర్శనలను వేదికపై నుంచి మంత్రి డాక్టరు నిమ్మల, కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు తిలకించారు.

స్టాల్స్ పరిశీలన

భీమవరం టౌన్, ఆగస్టు 15 : పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన పలుశాఖల స్టాల్స్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు పరిశీలించారు. స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన ప్రతి వస్తువును పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.





అలరించిన విద్యార్థుల విన్యాసాలు



వైద్య సిబ్బంది గౌరవ వందనం





తణుకులో సిద్ధమైన అన్న క్యాంటీన్ భవనం

నేడే అన్న క్యాంటీన్లు ప్రారంభం

భీమవరం టౌన్, ఆగస్టు 15: రాష్ట్ర ప్రభుత్వం అన్న క్యాంటీన్‌లను పునర్ధరిస్తున్నది. ఎన్నికలల్లో హామీ ఇచ్చిన విధంగానే పేదోడికి పట్టెడు అన్నం పెట్టాలని నిర్ణయించింది. కేవలం 5 రూపాయలకు అల్పాహారం పెట్టనుంది. మధ్యాహ్నం, రాత్రి కూడా 5 రూపాయలకే భోజనం ఏర్పాటు చెయ్యనుంది. శుక్రవారం నుంచి భీమవరంలో 3, తాడేపల్లిగూడెంలో 1, తణుకు, పాలకొల్లు, నరసాపురంలలో ఒకటి చొప్పున అన్న క్యాంటీన్‌లు ప్రారంభంకానున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి అందుబాటులోకి రానున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నక్యాంటీన్‌లను తిరిగి ప్రారంభిస్తామని ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలోని మునిసిపాలిటీలలో మూతపడిన క్యాంటిన్‌లలో ఉన్న సచివాలయాలను, ఇతర కార్యాలయాలను తీసివేసి మరమ్మతులు చేపట్టి తిరిగి వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకున్నారు. ఇక పట్టణాలలో క్యాంటీన్‌ల ద్వారా టిఫెన్, భోజనం అందనుంది. స్వాతంత్ర్య దినోత్సవం రోజునే క్యాంటీన్‌లను అందుబాటులోకి తీసుకురావాలని తొలుత భావించారు. కాని కొన్ని కారణాల వల్ల శుక్రవారానికి వాయిదా పడింది.

రైతుకు నగదు కష్టాలు

- ఖాతాల్లో సొమ్ము పడినా చేతికందని వైనం
- నగదు లేదు పొమ్మంటున్న బ్యాంకులు
- నాలుగు రోజులుగా బ్యాంకుల చుట్టూ రైతులు
- ఇవేం కష్టాలు అంటూ రైతులు ఆక్రోశం
- జిల్లా అంతటా ఇదే పరిస్థితి



పాలకొల్లు, ఆగస్టు 15 : దేవుడు కరుణించినా.. పూజారి అనుగ్రహం లేదన్న చందంగా తయారు అయ్యింది రైతు పరిస్థితి. నెలల నిరీక్షణ తరువాత రైతుల ఖాతాలలో ధాన్యం సొమ్ములు పడ్డాయి. జిల్లాలో 17వేల మంది రైతులకు గానూ రూ.424 కోట్లు ఖాతాలకు ప్రభుత్వం జమ చేసింది. సోమవారం ఈ ప్రక్రియ పూర్తి అయినప్పటికీ రైతులకు ఇప్పటికీ పూర్తి స్థాయిలో సొమ్ములు అందలేదు. రైతులు తమ ఖాతాలలో ధాన్యం సొమ్ములు పడ్డాయని ఆనందంగా బ్యాంకులకు వెళితే అక్కడ చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. జిల్లాలోని అధిక శాతం బ్యాంకులలో నగదు నిల్వలు లేవంటూ చేతులెత్తేశారు. లక్షల రూపాయలు ఖాతాలో సొమ్ము పడినప్పటికీ రైతులు ప్రాధేయపడితే రూ.10 వేలు లేదా 20 వేలు మాత్రమే ఇచ్చి సరిపెడుతున్నారు. వచ్చే సోమవారం నాటికి పూర్తి స్థాయిలో రైతులకు నగదు చెల్లింపులు జరుగుతాయని బ్యాంకు అధికారులు చెబుతున్నారు

గ్రామీణంలో ఉండే రైతులకు నెట్ బ్యాంకింగ్, ఆన్‌లైన్‌లో నగదు చెల్లింపులు తెలియదు. అధిక శాతం రైతుల వద్ద స్మార్టు ఫోన్లు లేవు. ఈకారణంగా రైతులు తమ సేవింగ్ పాస్ పుస్తకాలు తీసుకుని నగదు కోసం బ్యాంకులకు వెళుతున్నారు. వ్యవసాయ కూలీలకు నగదు రూపంలోనే జీతాలు ఇవ్వవలసి ఉంటుంది. రైతులు తీసుకున్న బాకీలు సైతం వడ్డీతో తిరిగి చెల్లించే సమయంలో వడ్డీ వ్యాపారులు నగదే కావాలని అడుగు తున్నారు. ఎరువులు, పురుగు మందులు వంటివి కొనుగోళ్ళకు ఆయా షాపులలో వర్తకులు నగదునే డిమాండ్ చేస్తున్నారు. ఈకారణం వల్ల రైతులకు నూరు శాతంనగదు రూపంలోనే అవసరాలు ఉంటున్నాయి. అయితే బ్యాంకులలో తగినంత నగదు నిల్వలు లేక 1, 2 రోజులలో రూ.424 కోట్లు రైతులకు చెల్లించ లేక పలు బ్యాంకులు చేతులెత్తే పరిస్థితి ఏర్పడింది

ప్రత్యేక అవసరాలు ఉన్నప్పుడు లీడ్ బ్యాంక్ అధికారులు చొరవ తీసుకుని అవసరమైతే రిజర్వు బ్యాంక్ ప్రతి నిధులతో మాట్లాడి ఆయా బ్యాంక్‌లలో నగదు నిల్వలు ఉండే విధంగా చూసుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ఇప్పుడు రైతులకు సార్వాసాగు పెట్టుబడుల సమయం. ఇప్పటికే నిండా అప్పుల ఊబిలో ఉన్న సన్న, చిన్న కౌలు రైతులు మరింత అప్పులు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. తమ ఖాతాల్లో సొమ్ము ఉన్నప్పటికీ నగదుగా తీసుకోవడానికి ఈ కష్టాలు ఏమిటి అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

1వ తేదీన సామాజిక పెన్షన్లు అందించడానికి నెలాఖరు రోజునే బ్యాంకుల నుంచి వేల కోట్లు డ్రా చేసి జాగ్రత్త పడుతున్న ప్రభుత్వం రైతుల విషయానికి వచ్చేసరికి నిర్లక్ష్యం వహించడంపై రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల ఖాతాలలో సొమ్ములు జమ చేసిన వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకుని రైతులకు సకాలంలో సొమ్ములు అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని రైతు సంఘాలు అంటున్నాయి. గత సోమవారం రైతు ఖాతాల్లో సొమ్ములు పడగా వచ్చే సోమవారం నాటికి పూర్తి స్థాయిలో సొమ్ములు చెల్లిస్తామని బ్యాంకర్లు చెబుతుండటం చూస్తే రైతు పరిస్థితి ఎంత దైన్యంగా ఉందో చెప్పకనే తెలుస్తోందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. దేశానికి రైతే వెన్నెముక అనే నానుడి నిజం చేయాలని రైతులు కోరుతున్నారు.

THE ARYAPURAM COOPERATIVE URBAN BANK LTD.,
ESTD:1918
Reg. No.3127, Rajamahendravaram
NOTIFICATION FOR THE POST OF CHIEF EXECUTIVE OFFICER OF THE BANK ON CONTRACT BASIS
Applications are invited for the post of **CEO/Secretary** of The Aryapuram Cooperative Urban Bank Ltd., from suitable candidates who fulfill the criteria prescribed for post. Last Date for receipt of Applications is 23-08-2024. For detailed job notification and application please visit the link
http://www.aryapurambank.com/career.html
Contact No. : 0883-2473550,
Mail id : arcobank_rjy@aryapurambank.com
Date : 16-08-2024 Sd/-CHAIRMAN






టిడ్కో ఇళ్ల సముదాయాల వద్ద రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న మంత్రి నిమ్మల

టిడ్కో ఇళ్ల సముదాయాల్లో విద్యుత్ కాంతులు

పాలకొల్లు టౌన్, ఆగస్టు, 15 : టిడ్కో గృహాల సముదాయ భవనాల కాలనీలో అన్ని మౌళిక వసతులు కల్పించి ఆహ్లాదకరంగా తీర్చుదిద్దుతానని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు టిడ్కో గృహాల సముదాయ భవనాల వద్ద పురపాలక సంఘం నిధులు రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ లైట్లను బుధవారం రాత్రి మంత్రి ప్రారంభించారు. కాలనీలోని మహిళలు పెద్దఎత్తున వచ్చి మంత్రి రామానాయుడు మీద పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. కాలనీ వాసులతో మాట్లాడుతూ భవిష్యత్తులో ఈప్రాంత వాసులు మెయిన్‌రోడ్డుకు వెళ్లేలా శాశ్వత పరిష్కారంగా నరసాపుర ప్రధాన కాల్వపై ఫుట్‌పాత్ బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ బి.విజయసారధి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పెచ్చెట్టి బాబు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ధి, జక్కంపూడి కుమార్, ధనాన్ని సూర్యప్రకాష్, పొట్నూరి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడవద్దు ..అండగా ఉంటాం

తల్లిదండ్రులను కోల్పోయిన బాలికకు ఎమ్మెల్యే తొలి జీతం సాయం



బాలికకు ఆర్థిక సాయం అందిస్తున్న బొలిశెట్టి కుటుంబ సభ్యులు

తాడేపల్లిగూడెం రూరల్, ఆగస్టు 15: తల్లిదండ్రులను కోల్పోయానని అధైర్య పడొద్దంటూ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఇటీవల టిడ్‌కో ఇళ్ల వద్ద అగ్ని ప్రమాదంలో తల్లి దండ్రులను కోల్పోయిన బాలికకు భరోసా ఇచ్చారు. తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక నీలిమకు ఎమ్మెల్యే తన తొలి నెల జీతం రూ.లక్ష కుటుంబ సభ్యులతో కలిసి ఆ బాలికకు అందించారు. జన సైనికులు కూడా బాధితులకు సాయం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే సతీమణి అనురాధ, కుమారుడు రాజేష్‌లు బాలికకు ధైర్యం చెప్పారు. బాలిక ఆరోగ్య పరిస్థితులను ఆసుపత్రి వైద్యులతో చర్చించి వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు.



ఉండిలో కలిదిండి జన్మభూమి పార్కును ప్రారంభిస్తున్న కలెక్టరు నాగరాణి, ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, జిల్లా టీడీపీ అధ్యక్షుడు మంతెన రామరాజు

నందనవనంగా ఉండి జన్మభూమి పార్కు

ఉండి, ఆగస్టు 15: ఉండిలో నిరుపయోగంగా వున్న కలిదిండి జన్మభూమి పార్కును అందమైన ఉద్యానవనంగా తీర్చిదిద్దారు. గురువారం ఉండి ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణరాజు, టీడీపీ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, కలెక్టర్ నాగరాణిలు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉండి పార్కు ఆక్రమణల నుంచి తొలగించి ఉద్యానవనంగా తీర్చిదిద్దామన్నారు. పార్కులో సెమీ ఇండోర్ సెటిల్ కోర్టు, క్రికెట్, ఫౌంటేన్, పిల్లలకు ఆటపరికరాలు, వాకింగ్ ట్రాక్,వృద్ధులకు విశ్రాంతి భవనం వంటివి నిర్మించినట్లు తెలిపారు. మంతెన రామరాజు, దాతలు అందిస్తున్న సహకారం మరువరానిదన్నారు.

ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతిగా గోపాల్



తాడేపల్లిగూడెం రూరల్, ఆగస్టు 15: పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్న గూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయ ఏడవ ఉపకులపతిగా డాక్టర్ కురుబా గోపాల్ నియమితులయ్యారు. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఉపకులపతిగా పనిచేసిన జానకిరామ్ ఎంపిక చెల్లదంటూ హైకోర్టు తీర్పు మేరకు రెండు నెలలుగా వర్సిటీకి ఉపకులపతి నియామకం అనివార్యం కావడంతో గోపాల్‌ను నియమించారు. అనంతరాజులపేట ఉద్యాన కళాశాలలో అసోసియేట్ డీన్‌గా పనిచేస్తున్న ఆయన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌గా, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా పనిచేశారు. ప్లాంట్ పేథాలజీ విభాగంలో ప్రధాన శాస్త్రవేత్తగా, చీనీ నిమ్మ పంటలపై పరిశోధనలు చేసి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన విశ్వవిద్యాలయ అధికారులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు.

సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు రద్దు

నరసాపురం, ఆగస్టు 15; ప్రయాణికుల రద్దీని పరిగణలోకి తీసుకొని ఆది, సోమవారాల్లో నరసాపురం- సికింద్రాబాద్‌ల మధ్య నడుపుతున్న ప్రత్యేక రైళ్లను రద్దు చేసిన్నట్లు నరసాపురం స్టేషన్ మేనేజర్ చెప్పారు. 07169, 07170 నంబర్లలో ఆదివారం నరసాపురం నుంచి, సోమవారం సికింద్రాబాద్‌ల నుంచి రైళ్లను నడపనున్నట్లు బుధవారం రైల్వే ప్రకటించింది. అయితే ట్రాక్ నిర్వహణ కారణంగా రద్దు చేస్తున్నట్లు గురువారం వెల్లడించింది.

సర్వేయర్ల సంఘం రాష్ట ఉపాధ్యక్షుడిగా రఘు

నరసాపురం, ఆగస్టు 15 : రాష్ట్ర లైసెన్సుడ్ టెక్నికల్ సర్వేయర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా నరసాపురం పట్టణానికి చెందిన రఘునాథరావు ఎన్నికయ్యారు. బుధవారం తిరుపతిలో జరిగిన సంఘం ఎన్నికల్లో జిల్లా నుంచి రఘును ఎన్నుకున్నారు. ప్రస్తుతం రఘు మునిసిపల్ ప్రైవేట్ లైసెన్సు సర్వే యర్‌గా పని చేస్తున్నారు. రఘుని పలువురు సర్వేయర్లు అభినందించారు.

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS క్లాసిఫైడ్స్ (ప్రతిరోజు)

FINANCE

గవర్నమెంట్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు (కేంద్ర/ రాష్ట్ర), ప్రభుత్వ ఉద్యోగస్తులకు (కేంద్ర / రాష్ట్ర) సులభ వాయిదాల పద్ధతిలో వెంటనే ఫైనాన్స్ చేయబడును. వెంకటేశ్వర ఫైనాన్స్. Govt. Reg.No.176/2019. **Cell: 9550648668** AJD:186729

PLOT FOR SALE

⊸ APCRDA అప్రూవ్డ్ ప్లాట్స్ ORR- రింగురోడ్డు అనుకొని అమరావతి రాజధానికి, ఐకానిక్ బ్రిడ్జి దగ్గరలో గేటెడ్ కమ్యూనిటీ నందు కలవు. బ్యాంక్ లోన్. సంప్ర॥ 9014437611, 7730099126. AJG-9523

మా చిత్రంలో నటించే అవకాశం

★ శ్రీ వెంకట లక్ష్మీనరసింహ ప్రొడక్షన్స్‌లో ... చిత్రం సెప్టెంబర్ 19న రామానాయుడు స్టూడియోలో షూటింగ్ ప్రారంభం. అన్ని వయసుల కొత్త వారికి యాక్టింగ్ ఫ్రీగా నేర్పిస్తున్నాం. మా సినిమాలో అవకాశం ఇస్తాం. నూతన నటీనటులు కావలెను. ఫోటోల వా వాట్స్ నెం.7981403355కు పంపండి. ఫిలింనగర్ Hyd. నరసింహారెడ్డిడైరెక్టర్. AJH-002572

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో విచారించాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా చెల్లించబడిన క్లెయిమ్‌లకు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవీటీ



ఏలూరు జిల్లా కోర్టులో జెండా ఎగుర వేస్తున్న న్యాయమూర్తి పురుషోత్తమకుమార్ →





ఏలూరు పోలీస్ రేంజ్ కార్యాలయంలో ఐజీ అశోక్ కుమార్..



ఏలూరు జడ్పీ కార్యాలయంలో జాతీయ నాయకులకు నివాళి

మురిసిన మువ్వన్నెల జెండా

ఏలూరు జిల్లా కోర్టులో

ఏలూరు క్రైం, ఆగస్టు 15 : ఊరూ వాడా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 78వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు గురువారం అంబరాన్ని అంటాయి.. అంతటా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏలూరు జిల్లా కోర్టులో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తమ కుమార్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండా ఎగురవేశారు.రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవ్యవస్థ పాత్ర ఎంతో కీలకమని రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులను కాపాడటమే న్యాయవ్యవస్థ విధి అని పురుషోత్తమకుమార్ అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ అంబేద్కర్ చిత్రపటాలకు న్యాయమూర్తులు, న్యాయవాదులు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండో అదనపు జిల్లా జడ్జి మంగా కుమారి, 5వ అదనపు జిల్లా జడ్జి రాజేశ్వరి, 8వ అదనపు జిల్లా జడ్జి సునీల్‌కుమార్, పోక్సో స్పెషల్ కోర్టు జడ్జి ఉమాసునంద, బార్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాదుల ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు మాదిరెడ్డి రాము, ఉద్యోగ సంఘ నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

ఏలూరు పోలీస్ రేంజ్ కార్యాలయంలో..

ఏలూరు క్రైం : ఏలూరు పోలీస్ రేంజ్ కార్యాలయం వద్ద ఐజీ జీవీజీ అశోక్ కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. స్వీట్స్‌ను పంపిణీ చేశారు. అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశ సమగ్రతకు పాటు పడదామన్నారు. కార్యాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ కార్యాలయంలో..

ఏలూరు సిటీ : ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఆవిష్కరించారు. జాతీయ నాయకులు జాతిపిత మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీ సీఈవో సుబ్బారావు, డిప్యూటీ సీఈవో నిర్మలాజ్యోతి, దెందులూరు జడ్పీటీసీ నవకాంతం, జిల్లా పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ప్రకాష్ జిల్లా పరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

వినూత్నం





నరసాపురంలో అగ్నికుల క్షత్రియుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకల్ని గురువారం వినూత్నంగా నిర్వహించారు. అశోక చక్రం తరహాలో గోదావరిలో 24 పడవల్ని ఏర్పాటు చేసి పడవల మధ్యలో జెండా ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే నాయకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఆవిష్కరించారు. అలాగే పెనుగొండ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని జాతీయ జెండా రంగుల వస్త్రాలతో అలంకరించారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



ఏపీ నిట్‌లో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న రిజిస్ట్రార్, సిబ్బంది

ఏపీ నిట్‌లో ..

తాడేపల్లిగూడెం అర్బన్ : ప్రతీఒక్కరూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ జీఆర్‌కే శాస్త్రి అన్నారు. ఏపీ నిట్ ఇన్‌చార్జి డైరక్టర్ డాక్టర్ మూర్తి ఆధ్వర్యంలో గురువారం ఏపీ నిట్ ప్రాంగణంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. రిజిస్ట్రార్ దినేష్‌శంకర్ రెడ్డి మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతీఒక్కరూ కృషి చేయాలన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. డీన్‌లు డాక్టర్ కురుమయ్య, డాక్టర్ వీరేష్‌కుమార్, ఆచార్యులు కిరణ్ తీపర్తి, సందీప్, శంకర్, తపస్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అలంపురం ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగుర వేసి వందనం చేస్తున్న బ్రాంచి మేనేజర్ హరిబాబు





మొదటి బహుమతి సాధించిన గృహ నిర్మాణ శాఖ శకటం.. రెండో బహుమతి సాధించిన వ్యవసాయ శాఖ ప్రదర్శన



ఆకట్టుకున్న శకటాలు..ప్రదర్శనలు



పోలీసు శాఖకు తృతీయ బహుమతి

ఏలూరు రూరల్ ఆగస్టు 15: వివిధ ప్రభుత్వశాఖలు సాధించిన ప్రగతిని తెలియచేస్తూ ఏలూరులో ప్రదర్శించిన శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పోలీస్, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, వైద్య, ఆర్‌డబ్ల్యుఎస్, ఐసీడీఎస్, పశు,మత్స్యశాఖ, రాష్ట్ర విపత్తు నివారణ శాఖలు చేపడుతున్న కార్యక్రమాలపై శకటాలను ప్రజలు ఆసక్తిగా తిలకించారు. నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేదిశగా రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న ఇళ్ళ నిర్మాణాలపై గృహ నిర్మాణశాఖ రూపొందించిన శకటానికి ప్రథమ, పోలీస్‌శాఖ తీసుకుంటున్న చర్యలకు రూపొందించిన చట్టానికి ద్వితీయ, వ్యవసాయ శాఖ జిల్లాలో తీసుకుంటున్న యాజమాన్య, సాగులో మెళుకువలు ఆధునిక సేద్యం అంశాలపై రూపొందించిన శకటానికి తృతీయ బహుమతి లభించింది. మంత్రి పార్థసారధి బహుమతులను అందజేశారు.









ప్రథమ బహుమతి సాధించిన తణుకు విద్యార్థుల ప్రదర్శన

భీమవరం టౌన్ : భీమవరం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు జాతీయ సమైక్యతను చాటాయి. వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తణుకు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థుల వందే మాతరం జాతీయ గీతాలపనకు ప్రథమ బహుమతి, భీమవరం పీఎస్ఎమ్ బాలికల హైస్కూల్ విద్యార్థులకు లెహర్ నృత్య ప్రదర్శనకు ద్వితీయ బహుమతి, నరసాపురం మండలం ఎల్‌బీ చర్ల గురుకుల పాఠశాల విద్యార్థులకు ఇండియా సలాం దేశభక్తి గేయం ప్రదర్శనకు తృతీయ బహుమతిని గెలుపొందారు .



ఏలూరులో ఆకట్టుకున్న జానపద, సంప్రదాయ నృత్య ప్రదర్శనలు



బాలిక కిడ్నాప్ యత్నం..
యువకుడిని పట్టుకున్న పోలీసులు


పాలకోడేరు, ఆగస్టు 15: గొల్లలకోడేరు గ్రామానికి చెందిన బాలికను ఒక యువకుడు కిడ్నాప్ చేసి వ్యాన్‌లో తరలిస్తుండగా పోలీసులు బుధవారం రాత్రి చాకచక్యంగా చేధించి పట్టుకున్నారు. గొల్లలకోడేరు గ్రామానికి చెందిన బాలిక 9వ తరగతి చదువుతోంది. పాలకోడేరు గ్రామానికి చెందిన ములుకుర్తి హానోక్ ఒక కంపెనీలో వ్యాన్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. హానోక్ రెండు సంవత్సరాలుగా బాలికను ప్రేమిస్తున్నానంటూ వేధిస్తున్నాడు. ఈ కోణంలోనే బుధవారం రాత్రి బాలికను తీసుకు పోవడంతో తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. భీమవరం రూరల్ సీఐ సత్యకిషోర్, భీమవరం రూరల్ సిబ్బంది, పాలకోడేరు పోలీసులు రహదారులను రాత్రి సమయంలో వాహనాలు తనిఖీ చేసి బాలికను ఎత్తుకెళ్తున యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. హానోక్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పాలకోడేరు ఇన్‌చార్జ్ ఎస్సై మోహనరావు తెలిపారు.

గొల్లలకోడేరులో బంగారం చోరీ

పాలకోడేరు, ఆగస్టు 15: గొల్లలకోడేరు గ్రామంలో బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళాలు బద్దలు కొట్టి నాలుగు కాసుల బంగారం, రూ.4 వేలు నగదు దొంగిలించినట్లు పాలకోడేరు ఇన్‌చార్జ్ ఎస్సై మోహనరావు తెలిపారు. గొల్లలకోడేరులో నివాసం ఉంటున్న ఒంగోలు జిల్లాకు చెందిన ఈదర వాసుబాబు కుమార్తె చదువు నిమిత్తం గొల్లలకోడేరు వచ్చి నివాసం ఉంటున్నారు. ఈనెల 13న ఒక శుభకార్యం నిమిత్తం ఊరు వెళ్లగా అది గమనించిన దొంగలు బుధవారం రాత్రి తలుపులు బద్దలుకొట్టి చోరీకి పాల్పడ్డారు. వాసుబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఆంక్షలా !

నూజివీడులో ర్యాలీలు నిషేదిస్తూ పోలీస్ శాఖ నోటీసు



పోలీసులు జారీ చేసిన నోటీసు

నూజివీడు టౌన్, ఆగస్టు 15: ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవాల ర్యాలీలపై పోలీస్ శాఖ ఆంక్షలు విధిస్తూ నోటీసులు జారీ చేయడం పట్టణంలో చర్చకు దారితీసింది. "15.08.2024వ తేదీన జరుగు స్వాతంత్ర్య దినోత్సవాలు మీ మీ యొక్క పార్టీ ఆఫీసుల వద్దనే జండా వందనం జరుపుకోవాలని పట్టణంలో ర్యాలీలు, బహిరంగ సభలు సమావేశాలు జరపడానికి ఎలాంటి అధికారిక అనుమతులు లేనందున జరపరాదని ఈ నోటీస్ ద్వారా తెలియ పరచడమైనది" అంటూ నూజివీడు పట్టణ సీఐ మూర్తి నోటీసు జారీ చేయడం స్థానికంగా చర్చకు దారితీసింది. స్వాతంత్ర దినోత్స వేళ స్వేచ్ఛను హరిస్తూ ఇటువంటి నోటీసుల జారీ చేయ డాన్ని ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఖండించారు.స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు ర్యాలీలు నిర్వహించడం సాధారణమే.. అయితే ఎటువంటి అనుమతులు లేవంటూ నూజివీడు పట్టణ పోలీసులు వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలకు నోటీసులు పంపడంతో విమర్శలకు దారితీసింది.దీంతో పట్టణంలో ఎటువంటి ర్యాలీలు జరగలేదు. దీనిపై సీఐ వివరణ ఇస్తూ అధికార, ప్రతిపక్ష వారు ర్యాలీలు నిర్వహిస్తూ ఎదురుపడితే ఉద్రిక్త పరిస్థితులకు దారితీసే అవకాశం ఉండడంతో ముందస్తుగా నోటీసులు జారీ చేశామని తెలిపారు.



తండ్రి మృతదేహానికి తలకొరివి పెడుతున్న కుమార్తె

కూతురే కొడుకై..

రోడ్డు ప్రమాదంలో తండ్రి చనిపోవడంతో పెద్ద కుమార్తె తన తండ్రికి తలకొరివి పెట్టి తండ్రి రుణం తీర్చుకుంది. మండలంలోని టి.కొండేపాడు గ్రామానికి చెందిన కాకి సూరిబాబు వడ్రంగి పనిచేస్తూ జీవిస్తు న్నాడు. బుధవారం రాత్రి తణుకు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సూరి బాబు మృతి చెందాడు. ఈయనకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె దేవిశ్రీప్రియ డిప్లమో ఫైనల్ ఇయర్ చదువుతుండగా, రెండో కుమార్తె ప్రీతి ఇంటర్ మీడియట్ చదువుతోంది. సూరిబాబు మృతి అనంతరం తలకొరివి పెట్టేందుకు బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో పెద్దకుమార్తె దేవిశ్రీప్రియ తన తండ్రికి తలకొరివి పెట్టింది.

- పెంటపాడు






భీమవరం టీడీపీ జిల్లా కార్యాలయంలో జెండా వందనంలో రామరాజు, తోట.. నరసాపురం జనసేన కార్యాలయంలో ఎమ్మెల్యే బొమ్మిడి, మాజీ మంత్రి కొత్తపల్లి, బీజేపీ నేత సతీష్.. భీమవరంలో జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే అంజిబాబు..గణపవరంలో పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు

మువ్వన్నెల జెండా రెపరెపలు

భీమవరం అర్బన్/భీమవరం ఎడ్యుకేషన్/భీమవరం టౌన్/ భీమవరం క్రైం, ఆగస్టు 15 : రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛ కల్పించడమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తుందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. 78వ స్వాతంత్ర్య దిన వేడుకలను టీడీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భీమవరం పట్టణ టీడీపీ కార్యాలయం వద్ద పట్టణ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యంరాజు జెండా ఆవిష్కరించారు. అనంతరం మెంటేవారితోటలోని పేద మహిళలకు తోట సీతారామలక్ష్మి చీరలు పంపిణీ చేశారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, మెరగాని నారాయణమ్మ, జిల్లా నాయకులు జుత్తిగ శ్రీనివాస్, ఉప్పులూరి చంద్రశేఖర్, ఇందుకూరి రామలింగ రాజు, గంటా త్రిమూర్తు, సయ్యద్ నసీమాబేగం పాల్గొన్నారు.

• దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన త్యాగధనులను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబు అన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మునిసిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను అవిష్కరించి మాట్లాడారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్ళుఅర్పించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద, మల్టీ ఫ్లెక్స్ వద్ద జెండాను ఎగుర వేశారు. జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. కమిషనర్ ఎం శ్యామల, మెంటే పార్థసారధి, చెనమల చంద్ర శేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, పొత్తూరి బాపిరాజు తదితరులు ఉన్నారు. చాంబర్ ఆఫ్ కామర్సు భవనంలో జాతీయ పతాకాన్ని బొండాడ రామ్మోహనరావు జెండా ఎగుర వేశారు.

• కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భీమవరం నియోజక వర్గ పార్టీ ఇన్‌చార్జి అంకెం సీతారామ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ కనుమురి బాపిరాజు, పార్టీ జిల్లా అధ్యక్షుడు మార్నిడీ బాబ్జి జెండాను ఎగురవేశారు.

• డీఎన్నార్ కళాశాలలో స్వాతంత్ర్య దిన వేడుకల్లో డీఎన్నార్ కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు గోకరాజు వెంకట నరసింహరాజు ముఖ్యఅతిథిగా జెండా వందనం చేసి ఎన్‌సీసీ కేడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కళాశాల సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణరాజు, కరస్పాండెంట్ కె. రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు. ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కాలేజీ ఉపాధ్యక్షుడు ఎస్వీ రంగరాజు జాతీయ పతాకావిష్కరణ చేశారు. భారతీయ విద్యాభవన్స్‌లో మాజీ సీబీఐ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో, తాడేరు సొసైటీ వద్ద సంఘ ప్రత్యేక అధికారి కె. రాంబాబు ఆధ్వర్యంలో, శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో కళాశాల డైరెక్టర్ ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో, భాష్యం స్కూల్లో బ్రాంచ్ టూలో చిన్నారులు మహాత్మా గాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయి, సుభాష్ చంద్రబోస్ పలు వేషధారణలు అలరించాయి. చినఅమిరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యఅతిథిగా ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఐటీ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ బీహెచ్‌వీఎస్ రామకృష్ణ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



పెనుగొండ భాష్యం పాఠశాలలో చిన్నారుల ప్రదర్శన

• భీమవరం పట్టణంలోని పోలీస్‌స్టేషన్లు, సెబ్ కార్యాలయం, స్పెషల్ సబ్‌జైలు, ప్రభుత్వాసుపత్రి, రవాణాశాఖ కార్యాలయాల వద్ద స్వాతంత్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భీమవరం ఒకటో పట్టణం, రెండో పట్టణం పోలీస్‌స్టేషన్‌లలో సీఐలు నాగరాజు, కాళీచరణ్‌లు ఆధ్వర్యంలో, పభుత్వాసుపత్రిలో సూపరింటెండెంట్ మాధవి కళ్యాణి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

• పాలకొల్లుఅర్బన్/పాలకొల్లు రూరల్, : పట్టణం, మండలంలో ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణంలో కెనాల్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి నాయకులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పట్టణంలో శ్రీవాసవీ ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్‌ల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. లయన్స్ క్లబ్‌లు, రోటరీ క్లబ్‌లు, వాకర్స్ క్లబ్‌లు, మానవత సేవా సంస్థ, ఛాంబర్, ఛాంబర్ అనుబంధ సంస్థలు, రెడీమేడ్ వర్తక సంఘం ఆధ్వర్యంలోనూ, టీడీపీ, బీజేపీ, సీపీఎం వైసీపీ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. విద్యాభవన్స్ పాఠశాల, ఉల్లంపర్రులో సబిత మహిళా జూనియర్ కళాశాల, తదితర పాఠశాలల్లో త్రివర్ణ పతాకాలు ఎగురవేసి, చిన్నారులకు మిఠాయిలు, చాక్లెట్లు పంపిణీ చేశారు.

•నరసాపురం/మొగల్తూరు:పట్టణ, మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్ళు, పార్టీ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జెండాలతో ర్యాలీలు నిర్వహించారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో అంబరీష్ జెండాను ఎగురవేశారు. టీడీపీ కార్యాలయంలో మాజీ శాసనమండలి ఛైర్మన్ ఎంఏ షరీఫ్, జనసేన కార్యాలయంలో ఎమ్మెల్యే నాయకర్, రాయపేటలో మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, వైసీపీ కార్యాలయంలో మాజీ ముదునూరి ప్రసాదరాజు, కాంగ్రెస్ పార్టీ, సీపీఐ, బీజేపీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. డీఎస్పీ కార్యాలయంలో శ్రీనివాసరావు జెండాను ఎగురవేశారు. మండలంలోని కొప్పర్రు హైస్కూల్ విద్యార్థులకు పొలిశెట్టి శ్రీనివాస్ సైకిళ్ల పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయంపై ఛైర్‌పర్సన్ వెంకటరమణ, సీఐ కార్యాలయంలో యాదగిరి, ట్రాన్స్‌కోలో ఈఈ సురేష్, వైఎన్ కళాశాలలో కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి, గౌతమిలో కరస్పాండెంట్ చినమిల్లి దుర్గాప్రసాద్, సూర్య కాలేజీలో కరస్పాండెంట్ బ్రహ్మాజీ జెండాలను ఎగురవేశారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు వందలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. జనసేన కార్యాలయంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌తో కలిసి జెండా ఎగురవేశారు.

నరసాపురంలో అగ్నికుల క్షత్రియుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆశోక చక్రం తరహాలో గోదావరిలో 24 పడవల్ని ఏర్పాటు చేసి పడవల మధ్యలో జెండా స్తూపాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే నాయకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండాను ఆవిష్కరించారు.

మొగల్తూరు మండలంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అందే సూర్యావతి భుజంగరావు, తదితర చోట్ల జాతీయ పతాకాలను ఎగురవేశారు.

• ఆకివీడు/ఆకివీడు రూరల్/కాళ్ల/ఉండి/పాలకోడేరు, ఆగస్టు 15: మహనీయుల త్యాగఫలాలే స్వాతంత్ర్య దిన వేడుకలని పలువురు వక్తలు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, నగర పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణరాజు జాతీయ జెండా ర్యాలీలో పాల్గొన్నారు. గురువారం తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్‌స్టేషన్, వ్యవసాయశాఖ, తదితర చోట్ల జాతీయ జెండాలను అధికారులు ఆవిష్కరించారు. టీడీపీ మండల-పట్టణ అధ్యక్ష-కార్యదర్శులు మోటుపల్లి రామవరప్రసాద్, బొల్లా వెంకట్రావు, నౌకట్ల రామారావు, గంధం ఉమా, మాజీ సర్పంచ్‌లు గొంట్లా గణపతి తదితరులు ఉన్నారు. ఆకివీడు మండలం అజ్జమూరు గరువులోని ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు తెలుపు యూనిఫాంను దాత, రిటైర్డ్ టీచర్ బీఎస్‌వీ సత్యనారాయణ

వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు

బహూకరించారు. ఎంపీపీ కఠారి జయలక్ష్మి, ఎంఈవోఏ-2 సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు. కాళ్ళ మండలంలో కాళ్ళ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పెన్మెత్స శిరీష విశ్వనాథరాజు జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఎంపీడీవో స్వాతి, ఏవో ప్రభాకరరావు, జడ్పీటీసీ సభ్యుడు పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మండలంలో కాళ్ళ, కాళ్ళకూరు, కలవపూడి, కోపల్లె సొసైటీలలో సొసైటీ అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు. కాళ్ళ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాస్, కాళ్ళ తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ నాగార్జున జెండాలను ఎగురవేశారు. పెదఅమిరం, కోమటిగుంట గ్రామాల్లో ఆయా సర్పంచ్‌లు, కాళ్ళ ప్రభుత్వాసుపత్రి వద్ద వైద్యులు సునీల్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఉండి మండలం ఉండిలో తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం గ్రామ సచివాలయం-1లో ఎమ్మెల్యే రఘురామ జెండాను ఎగురవేశారు. ఉండి కాపులపేట పాఠశాలలో జర్నలిస్ట్ బంగార్రావు విద్యార్థులకు స్వీట్లను అందించారు. వాంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. పాలకోడేరు మండలం పాలకోడేరులోని హైస్కూల్ వద్ద, ఎంపీడీవో కార్యాలయం వద్ద పాలకోడేరు సొసైటీ బ్యాంకు వద్ద ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ నడింపల్లి భారతి విజయ లక్ష్మి, ఎంపీడీవో మురళీ గంగాధరరావు, కొత్తపల్లి నాగరాజు పాల్గొన్నారు.

• పెనుగొండ/ఆచంట/పోడూరు/పెనుమంట్ర, ఆగస్టు 15 : పెనుగొండ మండలం పెనుగొండ మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పూతినీడి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో శ్రీనివాస దొర పతాకావిష్కరణ చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి. అనితకుమారి, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ కొప్పిశెట్టి గంగాధర్ పతాకాలను ఆవిష్కరించారు. టీడీపీ, జనసేన కార్యాలయాలు, గ్రంథాలయాల వద్ద పతాకాలను ఆవిష్కరించారు. పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ పలు గ్రామాల్లో జెండాలను ఆవిష్కరించారు. పెనుగొండ సర్పంచ్ నక్కా శ్యామలా సోనిశాస్త్రి, కటికిరెడ్డి నానాజీ, వేంద్ర రాము, తదితరులు ఉన్నారు. పెనుగొండ భాష్యం పాఠశాల, ఆక్స్‌ఫర్డ్ స్కూలు నందు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెనుగొండ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని స్వాతంత్ర్య దినోత్సవ అలంకరణలో అలంకరించారు. ఆచంట మండలంలో మండల పరిషత్ కార్యాలయంతో పాటు పలు చోట్ల జరిగిన జెండా కార్యక్రమంలో ఎంపీపీ దిగుమర్తి సూర్యకుమారి, జడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్‌బాబు, వైస్ ఎంపీపీలు తాళం శ్రీనివాస్, యర్రగొప్పుల నాగరాజు, ఎంపీడీవో వి.నరసింహప్రసాద్, తహసీల్దార్ సుగుణ సంధ్య, ఎస్ఐ కట్టా వెంకటరమణ, సబ్ రిజిస్ట్రార్ నిర్మల కుమారి తదితరులు జెండాలను ఎగుర వేశారు. ఆచంట వేమవరం హైస్కూలు వద్ద విద్యార్థుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మన ఊరు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆచంట హైస్కూలులో 2023-24 కు సంబంధించి పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు అరుపల్లి రామారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీను నగదు బహుమతులను అందజేశారు. వేమవరం హైస్కూలులో మనోపర్తి నాగేశ్వరరావు, సత్యవతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు రామసతీష్ నగదు బహుమతులు అందజేశారు. కొడమంచిలి హైస్కూలుకు సంబంధించి కొరిపల్లి లక్ష్మినారాయణ, బుల్లిమ్మల స్మారక పురస్కారం సంబంధించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేశారు. పోడూరు మండలంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ సబ్బితి సుమంగళి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద డీటీ డి.రాజేష్, పంచాయితీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కవిటం పరకాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ భవనం వద్ద జెండాను ఎగురవేశారు. పెనుమంట్ర మండలం మార్టేరు సెంటర్లో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండా స్తూపాన్ని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి, ఆచంట మండల పార్టీ అధ్యక్షుడు కేత మీరయ్య, జనసేన మండల అధ్యక్షుడు జవ్వాది బాలాజీ నాయుడు, జనసేన అధ్యక్షుడు కోయ కార్తీక్, బీజేపీ నియోజవర్గ ఇన్‌చార్జి కేహెచ్‌వీ ప్రసాద్ రెడ్డి, వేలిచేటి బాబు రాజేంద్రప్రసాద్, గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, తదితరులు పాల్గొన్నారు. మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఏడీఆర్ డాక్టర్ .టి.శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వై.రవికుమార్ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కర్రీ వెంకటనారాయణ రెడ్డి జెండాను ఆవిష్కరించారు

• గణపవరం, ఆగస్టు 15: స్వాతంత్ర్య ఫలాలను అట్టడుగు వర్గాలకు అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. గణపవరం ఎంపీడీవో కార్యాలయంలో, తహసీల్దార్, ఎంఈవో కార్యాలయాల్లో పతాకావిష్కరణలు చేసి పారిశుధ్య కార్మికులను సన్మానించి సత్కరించారు. అనంతరం మొక్కలు నాటారు. కూటమి నాయకులు, ఎంపీడీవో సూర్యనారాయణ, తహసీల్దార్ అప్పారావు పాల్గొన్నారు. కేశవరంలో సర్పంచ్ కామేశ్వరి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులను సత్కరించారు.



కలెక్టరేట్‌లో పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ నాగరాణి

కలెక్టరేట్‌లో స్వాతంత్ర్య వేడుకలు

భీమవరంటౌన్, ఆగస్టు 15 : కలెక్టరేట్‌లో స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న మహాత్మ గాంధీ, డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాలకు కలెక్టర్ నాగరాణి పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థినులు జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టరేట్ వేడుకలలో పాల్గొన్న పలు శాఖల అధికారులు, కార్యాలయం సిబ్బందికి, జిల్లా ప్రజలకు, స్వాతంత్ర దిన శుభా కాంక్షలు తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ జె.ఉదయభాస్కర రావు, పలు శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



భీమవరం డీఎన్నార్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న గోకరాజు వెంకటనరసింహరాజు



నరసాపురం టీడీపీ కార్యాలయంలో జెండా ఎగుర వేసిన షరీఫ్



పాలకొల్లులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎన్డీఏ కూటమి నాయకులు



మార్టేరులో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ



నరసాపురం స్వాతంత్ర్య వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, తదితరులు

ఘనంగా నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు



చిన్నారుల మధ్య కేక్ కట్ చేసిన నాయకులు

భీమవరం అర్బన్, ఆగస్టు 15: పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు అన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు పుట్టినరోజు పురస్కరించుకుని పట్టణంలో కేఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో చినఅమిరం ఇమ్మానియేలు అనాథ ఆశ్రమంలోని చిన్నారుల చేత కేక్ కట్‌చేయించి అల్పాహారం అందించారు. పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు, దివ్యాంగులకు దుప్పట్లు, పండ్లు అందించారు. కోళ్ళ సీతారాం, నాగబాబు, ఉండవల్లి రమేష్ నాయుడు, చల్లరాము, రామకృష్ణ చౌదరి, గంటా త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

రూ.10 లక్షల చంద్రన్న బీమా అందించాలి



చనిపోయిన కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న సీఐటీయూ నాయకులు

భీమవరం అర్బన్, ఆగస్టు 15: హమాలీ కార్మికులకు రూ.10 లక్షల చంద్రన్న బీమా అందించాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు బి.వాసుదేవ రావు డిమాండ్ చేశారు. భీమవరం బజారు లాగుడు బండ్ల ముఠా కార్మికం సంఘం సభ్యులు జుత్తుగ నాగేశ్వరరావు, పి.రాము అకారణంగా చనిపోయినందున గురువారం వారి కుటుంబ సభ్యులకు రూ.40 వేల ఆర్థిక సహకారం అందించారు. యూనియన్ నాయకులు శ్రీను, రాంబాబు, పి.అప్పన్న, మహంకాళి, నాని తదితరులు పాల్గొన్నారు.

విద్యావేత్త సూర్యనారాయణకు ఘన నివాళి

పెనుగొండ, ఆగస్టు 15 : సామాజిక సేవే ధ్యేయంగా ఎంతో మందిని తీర్చి దిద్దిన విద్యావేత్త పితాని సూర్యనారాయణ అని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక ఎస్‌వీకేపీ కాలేజీ అసోసియేషన్, ఎస్‌వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాల, ఎస్‌వీకేపీ పితాని వెంకన్న కళాశాల, ఎస్‌వీకేపీ అండ్ ఎస్‌కేవీఆర్ బాలికోన్నత పాఠశాల సంయుక్తంగా సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ హాజరై సూర్యనారాయణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ రామచంద్రరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీవీ అప్పారావు, పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.తమ్మయ్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కేవీఆర్ సూర్యనారాయణ, కళాశాల ఉపాధ్యక్షుడు తాడి నాగిరెడ్డి, పాల్గొన్నారు.

నేడు అన్న క్యాంటీన్ భవనం ప్రారంభం

పాలకొల్లు అర్బన్, ఆగస్టు 15 :పట్టణంలోని ట్యాక్సీ స్టాండ్ సమీపంలో శుక్రవారం ఉదయం ఏడు గంటలకు అన్నక్యాంటీన్‌ను మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ప్రారంభించనున్నారు. ఉదయం టిఫిన్ మంత్రి చేతుల మీదుగా పేదలకు అందజేస్తారు. గతంలో టీడీపీ హయాంలో పేదలకు ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను జగన్ ప్రభుత్వం రాగానే రాష్ట్ర వ్యాప్తంగా మూసి వేసిన సంగతి తెలిసినదే. అప్పటి నుంచి ఐదేళ్లుగా పేదల ఆకలి తెలిసిన మంత్రి రామానాయు డు అప్పటికప్పుడు తన సొంత సొమ్ములతో భోజనాలను హోటల్ నుంచి రప్పించి పెట్టారు. ఆ సమయంలో నిమ్మల మదిలో మెదిలిన ఆలోచన మేరకు ప్రతీరోజూ మధ్యాహ్నం పేదలకు ఉచిత భోజనాలను ప్రారంభించారు. దాతల సహకారంతో గత ఐదేళ్లుగా ధర్మారావు ఫౌండేషన్ సహకారంతో రోజుకు 300 మందికి భోజనాలు పెడుతున్నారు. కూటమి అధికారంలోకి రావడంతో తిరిగి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను గురువారం నుంచి ప్రారంభించడంతో పాలకొల్లులో శుక్రవారం ప్రారంభం కాబోతోంది.

వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం



వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ

పాలకొల్లు అర్బన్, (యలమంచిలి), : వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. గురువారం యలమంచిలి మండలం ఇలపకుర్రులో 230 మంది వరద బాధిత కుటుంబాల వారికి 25 కిలోల బియ్యం,నిత్యావసర సరుకులు, కూరగాయలు అందించారు. మంత్రి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో వరదల సమయంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు కూడా పర్యటించేవారు కాదన్నారు. ఇళ్ళలోకి పూర్తిగా నీరు చేరితే రూ.3వేలు నగదు ఇస్తున్నట్లు మంత్రి నిమ్మల తెలిపారు. పశువులకు దాణాను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో వరలక్ష్మి వ్రత సందడి

ఆచంట, ఆగస్టు 15 :వరలక్ష్మి వ్రతం శుక్రవారం పురస్కరించుకుని గురువారం సాయంత్రం స్థానిక కచేరి సెంటర్ సందడిగా మారింది. అనేక మంది పలు రకాల పండ్లు, పువ్వులు కొనుగోలు చేసేందుకు వచ్చిన వారితో షాపులు కళకళలాడాయి. అన్ని రకాల పండ్లు, అరటి కాయలు, పువ్వుల ధరలు అధికంగా ఉండడంతో అంతంతమాత్రంగానే కొనుగోలు చేశారు. బంగారం షాపులు వరలక్ష్మి దేవి రూపులు కొనుగోలు చేసేందుకు వచ్చిన వారితో రద్దీగా మారాయి.

విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేత

భీమవరం అర్బన్, ఆగస్టు 15: భీమవరం ఎస్‌హెచ్‌బీఆర్ఎం స్కూలులో ఈ నెల 13న జరిగిన జిల్లాస్థాయి స్కూలు పిల్లల డిబేట్, లఘుచిత్రాల పోటీలలో గెలుపొందిన విజేతలకు గురువారం కలెక్టరు ఆవరణలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకలలో కలెక్టరు చేతులమీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు అందించారు.



న్యాయశాఖ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

భీమవరం క్రైం, ఆగస్టు 15 : గురువారం భీమవరం న్యాయశాఖ నాలుగో తరగతి ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా వులిశెట్టి సంతోష్, గౌరవ అధ్యక్షుడిగా డి.పశుపతి, ఉపాధ్యక్షుడిగా పి. ఆదిత్య, ప్రధాన కార్యదర్శిగా ఎం.అవినాష్, సంయుక్త కార్యదర్శిగా పవీ సందీప్, క్రీడల కార్యదర్శిగా బి.గోపీచంద్, కోశాధికారిగా జి. భార్గవి ఎన్నుకోబడ్డారు.

టెన్త్ మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారం



విద్యార్థులకు నగదు అందించి, సన్మానించిన కమిటీ సభ్యులు

గణపవరం, ఆగస్టు 15: గణపవరంలో సాయిబాబా మందిరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మెరిట్ విద్యార్థి, 2022-24 పది పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థు లకు నగదు పురస్కారాన్ని గురువారం ఆలయ ఛైర్మన్ వేగేశ్న సుబ్బరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రథమ స్థానం కె.రవికుమార్‌కు రూ.25 వేలు, ద్వితీయ స్థానం టి.భవాని రూ.15 వేలు, తృతీయ స్థానం కృపాకర్‌రాజు రూ.10 వేలు, ఒకేషనల్ ప్రథమ స్థానంలో కే.మహిత రూ.10 వేలు నగదు బహుమతిని సుబ్బరాజు అందజేశారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్, రిటైర్డ్ పీడీ సీహెచ్ రాజంరాజు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ తీర్పు రద్దు చేయాలి'

నరసాపురం, ఆగస్టు 15 : ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రద్దు చేయాలని నియోజకవర్గ మాలల న్యాయ పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నరసాపురంలోని అంబేడ్కర్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. నియోజకవర్గ మాలల న్యాయపోరాట సమితి అధ్యక్షుడు సోడదాసి శ్రీధర్, వర్ధనపు ఎసురత్నం, బొల్లవరపు విజయభాస్కరరావు, అడిదల శరత్, కాకిలేటి ఆనంద్ కుమార్, వర్ధనపు సుధాకర్, కుసుమ కిరణ్, దొండపాటి వెంకట్, రవి తదితరులు పాల్గొన్నారు.



పాలకోడేరు హైస్కూల్లో కలెక్టర్‌తో మాట్లాడుతన్న ఎమ్మెల్యే రఘురామ

గ్రామాభివృద్ధికి దాతల సహకారం మరువలేనిది

▸▸ కలెక్టర్ నాగరాణి

పాలకోడేరు, ఆగస్టు 15: పుట్టిన గ్రామాన్ని చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేయాలన్న తపనతో అభివృద్ధి చేసి చూపించడం శుభపరిణామం అని కలెక్టర్ నాగరాణి అన్నారు. పాలకోడేరులో పాఠశాల అభివృద్ధికి, పాఠశాలలపై కప్పు నిర్మాణానికి, ఆట స్థలం అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, దాతల సహకారంతో సుమారు రూ.45 లక్షలతో అభివృద్ధి చేశారు. అభివృద్ధి పరిచిన పాఠశాలను, ఆటస్థలాన్ని గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు నియోజకవర్గ అభివృద్ధికి ఆయన బాటలు వేయడం దానికి దాతలు సహకరించటం వల్లే కార్యక్రమాలు పూర్తవుతున్నాయన్నారు. అనంతరం పాలకోడేరు తహసీల్దార్ కార్యాలయం పాడవ్వడంతో గ్రామంలోని సచివాలయాన్ని తహసీల్దార్ కార్యాలయంగా మార్చి ఆ భవనాన్ని కలెక్టర్ ప్రారంభించారు. టీడీపీ నాయకులు కునాధరాజు మురళీ కృష్ణంరాజు, పాలకోడేరు సొసైటీ బ్యాంక్ మాజీ అధ్యక్షుడు కొత్తపల్లి నాగరాజు, హేచరిబాబు, గణపతిరాజు, ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణరాజు, కామన రాంబాబు, కమ్మిలి రాంబాబు, గాదిరాజు సూర్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం : రఘురామ

కాళ్ళ, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు అన్నారు. పెదఅమిరం గ్రామ సర్పంచ్ డొక్కు సోమేశ్వర రావు ఆర్థిక సాయంతో వంద మంది వృద్ధులు, పేదలకు దుప్పట్లు, దుస్తులను గురువారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో దాతలకు కొదవలేదని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తూ పేదలకు సేవలందిస్తున్న సర్పంచ్ సోమేశ్వరరావు పలువురుకు ఆదర్శనీయుడన్నారు. ఉపసర్పంచ్ జవ్వాది లీలాకిషోర్, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కోరా రామ్మూర్తి, వార్డు సభ్యులు, పెద్దలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొత్తూరిని పరామర్శించిన బండారు

నరసాపురం రూరల్, ఆగస్టు 15 పితృ వియోగమైన టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజును గురువారం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు పరామర్శించారు. యలమంచిలి మండలం ఏనుగువానిలంక వెళ్లి రామరాజు తండ్రి నరసింహరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల్పరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుక్కల మీరయ్య, గన్నవరపు శ్రీను, నడిపూడి కృష్ణ తదితరులు ఉన్నారు.


అలంపురం ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగుర వేసి వందనం చేస్తున్న బ్రాంచి మేనేజర్ హరిబాబు

ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతిగా గోపాల్



తాడేపల్లిగూడెం రూరల్, ఆగస్టు 15: పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయ ఏడవ ఉపకులపతిగా డాక్టర్ కురుబా గోపాల్ నియమితులయ్యారు. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఉప కులపతిగా పనిచేసిన జానకిరామ్ ఎంపిక చెల్లదంటూ హైకోర్టు తీర్పు మేరకు రెండు నెలలుగా వర్సిటీకి ఉపకులపతి నియామకం అనివార్యం కావడంతో గోపాల్‌ను నియమించారు. అనంతరాజులపేట ఉద్యాన కళాశాలలో అసోసియేట్ డీన్‌గా పనిచేస్తున్న ఆయన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌గా, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా పనిచేశారు. ప్లాంట్ పేథాలజీ విభాగంలో ప్రధాన శాస్త్రవేత్తగా, చీనీ నిమ్మ పంటలపై పరిశోధనలు చేసి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన విశ్వవిద్యాలయ అధికారులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు.


పేదలకు నిత్యవసర సరుకులను అందజేస్తున్న బొలిశెట్టి రాజేష్, సుబ్రహ్మణ్యం

పేదలకు నిత్యావసరాలు అందజేత

పెంటపాడు, ఆగస్టు 15 :సాటి వారికి సాయపడటం అభినందనీయమని జనసేన నాయకుడు బొలిశెట్టి రాజేష్ అన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పుట్టినరోజు పురస్కరించుకుని గురువారం పడమర విప్పర్రు గ్రామంలో జనసేన రాష్ట్ర నాయకుడు గంటా నాగవెంకట సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సుమారు రూ.1.50 లక్షలు విలువైన నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే కుమారుడు రాజేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. పసల మహేష్, బాబి, కందులపాటి బాలకృష్ణ, పసల కొండ, బోణం నాగవెంకట సత్యనారాయణ, హరి, సుబ్బారావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేయర్ల సంఘం రాష్ట ఉపాధ్యక్షుడిగా రఘు

నరసాపురం, ఆగస్టు 15 : రాష్ట్ర లైసెన్సుడ్ టెక్నికల్ సర్వేయర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా నరసాపురం పట్టణానికి చెందిన రఘునాథరావు ఎన్ని కయ్యారు. బుధవారం తిరుపతిలో జరిగిన సంఘం ఎన్నికల్లో జిల్లా నుంచి రఘును ఎన్ను కున్నారు. ప్రస్తుత్తం రఘు మునిసిపల్ ప్రైవేట్ లైసెన్సు సర్వే యర్‌గా పని చేస్తున్నారు. రఘుని పలువురు సర్వేయర్లు అభినందించారు.

కూతురే కొడుకై..

రోడ్డు ప్రమాదంలో తండ్రి చనిపోవడంతో పెద్ద కుమార్తె తన తండ్రికి తలకొరివి పెట్టి తండ్రి రుణం తీర్చుకుంది. మండలంలోని బీ.కొండేపాడు గ్రామానికి చెందిన కాకి సూరిబాబు వడ్రంగి పనిచేస్తూ జీవిస్తు న్నాడు. బుధవారం రాత్రి తణుకు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సూరి బాబు మృతి చెందాడు. ఈయనకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె దేవిశ్రీప్రియ డిప్లమో ఫైనల్ ఇయర్ చదువుతుండగా, రెండో కుమార్తె ప్రీతి ఇంటర్ మీడియట్ చదువుతోంది. సూరిబాబు మృతి అనంతరం తలకొరివి పెట్టేందుకు బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో పెద్దకుమార్తె దేవిశ్రీప్రియ తన తండ్రికి తలకొరివి పెట్టింది. - పెంటపాడు


తండ్రి మృతదేహానికి తలకొరివి పెడుతున్న కుమార్తె

అధైర్యం వద్దు ..అండగా ఉంటాం

తల్లిదండ్రులను కోల్పోయిన బాలికకు ఎమ్మెల్యే తొలి నెల జీతం సాయం


బాలికకు ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్,కుటుంబ సభ్యులు

తాడేపల్లిగూడెం రూరల్, ఆగస్టు 15: తల్లి దండ్రులను కోల్పోయానని అధైర్య పడొద్దంటూ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఇటీవల టిడ్కో ఇళ్ల వద్ద అగ్ని ప్రమాదంలో తల్లి దండ్రులను కోల్పోయిన బాలి కకు భరోసా ఇచ్చారు. తాడేపల్లి గూడెం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక నీలిమకు ఎమ్మెల్యే తన తొలి నెల జీతం రూ.లక్ష కుటుంబ సభ్యులతో కలిసి ఆ బాలికకు అందించారు. జన సైనికులు కూడా బాధితులకు సాయం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే సతీమణి అను రాధ, కుమారుడు రాజేష్‌లు బాలికకు ధైర్యం చెప్పారు. బాలిక ఆరోగ్య పరిస్థితులను ఆసుపత్రి వైద్యులతో చర్చించి వైద్యసేవల్లో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు.

పాలకొల్లు టిడ్కో ఇళ్ల వద్ద విద్యుత్ కాంతులు




పాలకొల్లు టౌన్, ఆగస్టు, 15 : టిడ్కో గృహాల సముదాయ భవనాల కాలనీలో అన్ని మౌళిక వసతులు కల్పించి ఆహ్లాదకరంగా తీర్చు దిద్దుతానని రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు టిడ్కో గృహాల సముదాయ భవనాల వద్ద పురపాలక సంఘం నిధులు రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ లైట్లను బుధవారం రాత్రి మంత్రి ప్రారంభించారు.కాలనీ వాసులతో మాట్లాడుతూ భవిష్యత్తులో ఈప్రాంత వాసులు మెయిన్‌రోడ్డుకు వెళ్లేలా శాశ్వత పరిష్కారంగా నర సాపురం ప్రధాన కాల్వపై ఫుట్‌పాత్ బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.

సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు రద్దు

నరసాపురం, ఆగస్టు 15; ప్రయాణికుల రద్దీని పరిగణలోకి తీసుకొని ఆది, సోమవారాల్లో నరసాపురం- సికింద్రాబాద్‌ల మధ్య నడుపుతున్న ప్రత్యేక రైళ్లను రద్దు చేసిన్నట్లు నరసాపురం స్టేషన్ మేనేజర్ చెప్పారు. 07169, 07170 నంబర్లలో ఆదివారం నరసాపురం నుంచి, సోమవారం సికింద్రాబాద్‌ల నుంచి రైళ్లను నడప నున్నట్లు బుధవారం రైల్వే ప్రకటించింది. అయితే ట్రాక్ నిర్వహణ కారణంగా రద్దు చేస్తున్నట్లు గురువారం వెల్లడించింది.


















నలుగురికి ఉత్తమ అవార్డులు

ఇరగవరం, ఆగస్టు 15 : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఏవో వై.రాఘవేంద్రరావు, ఇరగవరానికి చెందిన రెవెన్యూ అధికారి పలివెల సుధీర్‌కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఎంపీహెచ్ఎస్ ఎం.మూర్తి, తహసీల్దార్ కార్యాలయ ఏఎస్‌వో ఎం.సత్యవాణి ఉత్తమ అవార్డులు పొందారు. ఈ అవార్డును గురువారం భీమవరంలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో కలెక్టర్ చదలవాడ నాగరాణి, మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా వారు అందుకున్నారు.



తణుకు మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి



డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూలులో మాట్లాడుతున్న సీఐ కొండయ్య



టీబీఆర్ సైనిక్ స్కూల్లో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న సంస్థ అధినేత భోగేశ్వరరావు



ఆరుగొలను గురుకుల పాఠశాలలో పైపు బ్యాండ్‌తో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు

మువ్వన్నెల జెండా రెపరెపలు

తణుకు/అత్తిలి/ఇరగవరం, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తణుకు మున్సిపల్ కార్యాలయం, తహసీల్దార్, బాలుర ఉన్నత పాఠశాల, క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ జాతీయ జెండా ఆవిష్కరించారు. ముందుగా స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు నివాళుర్పించారు. మాంటిస్సోరి స్కూల్లో డైరెక్టరు అనపర్తి ప్రకాశరావు, రూట్సు స్కూల్లో ప్రిన్సిపాల్ ఎల్‌కే త్రిపాఠి, డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూలులో సీఐ ఎన్.కొండయ్య జెండా ఆవిష్కరించారు. టెన్త్ స్కూలు టాపర్ సుమేదానుకు రూ.20 వేలు నగదు, సాలువాతో సత్కరించారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ అధ్యక్షుడు అల్లూరి కరుణాకర్ చౌదరి జెండా ఆవిష్కరించారు. ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించారు.

- అత్తిలి మండలం తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎమ్మె ల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆవిష్కరించారు. ఏఎంసీ మాజీ చైర్మన్లు పోలిశెట్టి చంటి, దాసం బాబ్జీ, తదితరులు పాల్గొన్నారు. అత్తిలి ఎంపీడీవో కార్యాలయం వద్ద ఇన్‌చార్జి ఎంపీపీ సుంకర నాగేశ్వరరావు, పంచాయతీ వద్ద జాతీయ పతాకాన్ని ఘంటా విజేత నాగరాజు, ఆరవల్లి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ వెలగల సుస్మిత పతాకాన్ని ఆవిష్కరించారు.
- ఇరగవరం మండలంలో ఇరగవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. తూర్పువిప్పర్రు గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్లో పూర్వ విద్యార్థులు రాము, వీరాంజనేయులు, నాగరాజు, లక్ష్మణ్ ఆరు కార్యాలయ కుర్చీలు హెచ్ఎం ఉషశ్రీ చేతుల మీదుగా పాఠశాలకు అందజేశారు.

వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు

- పెంటపాడు/తాడేపల్లిగూడెం అర్బన్/తాడేపల్లిగూడెం రూరల్, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నియోజకవర్గంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ, పెంటపాడు తహసీల్దార్, మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాలలో, మార్కెట్ యార్డ్ తదితర ప్రాంతాలలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, టీడీపీ పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి జాతీయ జెండాను ఆవిష్కరించారు. గొర్రెల శ్రీధర్ తదిత రులు పాల్గొన్నారు. టీబీఆర్ సైనిక్ స్కూలో సంస్థ అధినేత తనుబుద్ది భోగేశ్వరరావు జెండా ను ఆవిష్కరించారు. పెంటపాడు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ దాసరి హైమావతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తాడేపల్లిగూడెంలో డీఆర్ గోయింకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్.వెంకటేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. ఆరుగొలను సాంఘీక సంక్షేమ పాఠశాలలో పూర్వ విద్యార్థి గోపాలపురం ఎమ్మె ల్యే మద్దిపాటి వెంకటరాజు జెండా ఆవిష్క రించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్, రాజారావు, సిబ్బంది పాల్గొన్నారు.తాడేపల్లిగూడెం నారాయణ స్కూల్లో స్వాతంత్ర్య దిన వేడుకలు పట్టణ ఎస్ఐ నాగరాజు, ప్రిన్సిపాల్ అన్ని ఆధ్వర్యంలో జరిగాయి.



తాడేపల్లిగూడెం నారాయణ స్కూలులో..

నేటి నుంచి అన్న క్యాంటీన్లు ప్రారంభం



అన్నసమారాధనలో పాల్గొన్న బాబ్జి

తాడేపల్లిగూడెం అర్బన్ :అన్న క్యాంటీన్లు శుక్రవారం నుంచి ప్రారంభవుతాయని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి తెలిపా రు. పట్టణంలో తాలూకా సెంటర్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ వద్ద గురువారం డాక్టర్ పట్నాల శ్రీనివాస్ సహకారంతో అన్నసమారాధన నిర్వహించారు. ప ట్నాల రాంపండు, దాసరి అప్పన్న, బండి పెద్దిరాజు, దాసరి కృష్ణవేణి, వాడపల్లి సుబ్బరాజు, షేక్ బాజి, ముత్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి చేయూత నివ్వాలి

ఆపదలో ఉన్న వారికి ప్రతీ ఒక్కరూ చేయూత అందించాలని వలవల బాబ్జి అన్నారు. పట్టణంలోని పాతూరుకు చెందిన యాతం రాజశేఖర్ ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలు కోల్పోయాడు. బాధితునికి ఆర్టిఫిషియల్ కాలును అమర్చేందుకు బాబ్జి, తాటికాయల వీరన్న, దాట్ల జగన్నాథరాజు మిత్ర బృందం సహకారంతో గురువారం రూ.25 వేలు అందజేశారు. దూసనపూడి కృష్ణప్రసాద్, నాగేశ్వరారావు, నీలం సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మిస్టర్ సోల్జర్ పోస్టర్ ఆవిష్కరణ

తాడేపల్లిగూడెం రూరల్, ఆగస్టు 15: మిలటరి మాధవరం గ్రామ చరిత్ర ఇతివృత్తంగా నిర్మిస్తున్న మిస్టర్ సోల్జర్ సినిమా పోస్టర్‌ను చిత్ర యూనిట్ గురువారం సైనికోద్యోగుల భవనం వద్ద స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆవిష్కరించారు. గ్రామంలో సైనికులు ఇంతమంది ఉండటానికి కారణం మొదట ఆద్యం తదితర అంశాలు ఈ చిత్రంలో తెలియచెప్పనున్నారు. మాజీ సైనికులు ఈ పోస్టర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా పాల్గొని చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు.













